క్లుప్తంగా

28న స్పాట్ కౌన్సెలింగ్

ఆదిలాబాద్‌రూరల్: ఆదిలాబాద్‌లోని టీటీడ బ్ల్యూఆర్‌జేసీ, యూఆర్‌జేసీ బాలుర కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరంలో బైపీసీ, ఎంపీసీ, సీఈసీ, ఒకేషనల్ కోర్సులలో మిగిలి ఉన్న సీట్ల భర్తీ కోసం ఈనెల 28న ఉదయం 10 గంటలకు స్పాట్ కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఆగస్టీన్ ఒక ప్రకటనలో తెలిపారు.

అప్రమత్తంగా ఉండాలి

ఇంద్రవెల్లి: విద్యార్థులు వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు హుమేరా అన్నారు. శుక్రవారం మండలంలోని బీసీ వసతి గృహాన్ని సందర్శించారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలన్నారు. అనంతరం మండలంలోని అందునాయక్‌తండా గ్రామానికి సందర్శించి వైద్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ గోకుల్, హెల్త్ సూపర్‌వైజర్ శ్రీనివాస్, రమేశ్ పాల్గొన్నారు.

సమస్యల్లో వసతిగృహాలు

ఉట్నూర్‌రూరల్: వసతి గృహాలు సమస్యలతో కొట్టుమిట్టడుతున్నాయని బహుజన జాగృతి సేన జిల్లా అధ్యక్షుడు బుద్ధ రతన్, సంయుక్త కార్యదర్శి జి. కిరణ్ ఆరోపించారు. శుక్రవారం స్థానిక ప్రెస్‌భవన్‌లో మాట్లాడారు. తాంసి, నార్నూర్, గాదిగూడ, ఎస్సీ హాస్టళ్లు శిథిలావస్థకు చేరాయన్నారు. వార్డెన్లు స్థానికంగా ఉండడం లేదని, ఎస్సీ హాస్టల్ వార్డెన్లు వారానికి ఒకసారి హాస్టల్‌కు రావడం జరుగతుందన్నారు. వారిపై చర్యలు తీసుకోవాలన్నారు.

పశువులను రోడ్లపైకి వదిలితే చర్యలు

కైలాస్‌నగర్: ఆదిలాబాద్ మున్సిపల్ పరిధిలోని రోడ్లపైకి పశువులను వదిలితే యజమానులపై చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ శైలజ ఒక ప్రకటనలో తెలిపారు. రోడ్లపై పశువులను వదలడం ద్వారా ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ఇది వరకే యజమానులకు నోటీసుల ద్వారా హెచ్చరించడం జరిగిందన్నారు.

'ఉద్యోగాల కల్పన ప్రకటనలకే పరిమితం'

ఎదులాపురం: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉద్యోగాల కల్పన ప్రకటనలకే పరిమితమైందని ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర నాయకుడు వినోద్ అన్నారు. జిల్లా కేంద్రంలోని సీపీఐ ఎంఎల్ కార్యాలయంలో శుక్రవారం మాట్లాడారు. ప్రభుత్వాలు ఉద్యోగాల పేరుతో యువతను మోసం చేస్తున్నాయన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రభుత్వాలకు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రాజు, వెంకటేశ్, రవి, గజ్జు, అనిల్, అశోక్, సాయికుమార్ పాల్గొన్నారు.

'కేసీఆర్‌వి మోసపూరిత వాగ్దానాలు'

ఎదులాపురం: కేసీఆర్‌వి మోసపూరిత వాగ్దానాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ముడుపు ప్రభాకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మాట్లాడారు. రెండుసార్లు గద్దెనెక్కిన సీఎం కేసీఆర్ ఒక్క హామీని కూడా పూర్తిగా నెరవేర్చాలేదన్నారు. లక్ష ఉద్యోగాలు చూపలేదని, డబుల్ బెడ్ రూం ఇళ్లు కట్టించలేదని ఆరోపించారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు కుంటల రాములు, ఎస్.అరుణ్ కుమార్, వ్యవసాయ సంఘం జిల్లా అధ్యక్షుడు రమేశ్, గణపతి, నగరం అశోక్ పాల్గొన్నారు.

ఓటరుగా నమోదు చేసుకోవాలి

ఇచ్చోడ: 18 ఏళ్లు నిండిన యువతి, యువకులు ఓటరుగా నమోదు చేసుకోవాలని తహసీల్దార్ తుకారాం అన్నారు. శుక్రవారం తమ సీల్దార్ కార్యాలయంలో మాట్లాడారు. బీఎల్‌వోల వద్ద ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. ఈనెల 26, 27న, సెప్టెంబర్ 2, 3న ఓటరు నమోదుకు ప్రత్యేక క్యాంపు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

బీఎల్‌వోలతో సమావేశం

ఇంద్రవెల్లి: ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు ఉంటే నమోదు చేయాలని తహసీల్దార్ ప్రవీణ్ అన్నారు. శుక్రవారం తహసీల్దార్ కార్యాలయంలో బీఎల్‌వోలతో సమావేశం నిర్వహించారు. మార్పులు, చేర్పులు ఉంటే సరి చేసుకోవాలని సూచించారు. 18 ఏళ్లు నిండిన ప్రతిఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ రమేశ్, కంప్యూటర్ ఆపరేటర్ ఉపేందర్, బీఎల్‌వోలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ వస్తువులు మాయం

బోథ్: బోథ్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పలు వస్తువులు మాయం అయ్యాయని కాంగ్రెస్ నాయకులు షేక్ మహమ్మద్, పసుల చంటి ఆరోపించారు. శుక్రవారం వారు మాట్లాడుతూ.. ఈనెల 24న రాత్రి మ్యాక్స్ బొలెరో వాహనంలో వస్తువులను నింపి తీసుకెళ్లారని, ఎమ్మెల్యే కార్యాలయాన్ని మీడియా, పోలీసులు, ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో తెరవాలని డిమాండ్ చేశారు. ఇదే విషయంపై శుక్రవారం 100 డయల్ చేసి, స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

భక్తిశ్రద్ధలతో
వరలక్ష్మీ వ్రతాలు

జిల్లా వ్యాప్తంగా మహిళలు వరలక్ష్మీ వ్రతాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శుక్రవారం ఆలయాల్లో, ఇళ్లల్లో ప్రత్యేక పూజలు చేశారు. పిల్లపాపలతో చల్లగా ఉండాలని మొక్కుకున్నారు. పిండివంటలు, స్వీట్స్ తయారు చేసి నైవేద్యం సమర్పించారు. అనంతరం పసుపు, కుంకుమలు వాయినాలు ఇచ్చుకున్నారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. – సాక్షి, నెట్‌వర్క్


బేల: దోప్టాల శ్రీరామాలయంలో పూజలు చేస్తున్న మహిళలు


తలమడుగు: వరలక్ష్మీ వ్రతంలో పాల్గొన్న మహిళలు


గుడిహత్నూర్: పాల్గొన్న భక్తులు


బోథ్: వరలక్ష్మీ వ్రతం చేస్తున్న ఉపాధ్యాయులు


బజార్‌హత్నూర్: హారతి ఇస్తున్న మహిళలు


నేరడిగొండ: పూజలు చేస్తున్న మహిళలు

బీఆర్‌ఎస్ పతనం ఖాయం

- కేలాపూర్ ఎమ్మెల్యే సందీప్ దుర్వే
- కలెక్టరేట్ ఎదుట బీజేపీ ధర్నా

కైలాస్‌నగర్: వచ్చే ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పతనం ఖాయం అని మహారాష్ట్ర కేలాపూర్ అర్నీ ఎమ్మెల్యే సందీప్ దుర్వే అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను నిరసిస్తూ శుక్రవారం బీజేపీ ఆధ్వర్యంలో చేపట్టిన కలెక్టరేట్ ఎదుట చేపట్టిన ధర్నాలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం డబుల్ బెడ్‌రూం ఇళ్లు కట్టమని రాష్ట్రానికి నిధులు విడుదల చేస్తే వాటిని సొంత అవసరాలకు వాడుకుని పేదలకు అన్యాయం చేశారని ఆరోపించారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలు ఎప్పుడొచ్చిన తెలంగాణలో బీజేపీ జెండా ఎగరయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం అడిషనల్ కలెక్టర్ శ్యామలా దేవిని కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు పాయల్ శంకర్, నాయకులు లోక ప్రవీణ్ రెడ్డి, లాలా మున్నా, కృష్ణయాదవ్, విజయ్ కుమార్, దినేష్ మాటోలియా, వేదవ్యాస్, జ్యోతి పాల్గొన్నారు.

కుటుంబ పాలన నుంచి రాష్ట్రాన్ని కాపాడాలి

తలమడుగు: సీఎం కేసీఆర్ కుటుంబ పాలన నుంచి తెలంగాణ రాష్ట్రాన్ని కాపాడాలని మహారాష్ట్రలోని ఘడ్చిరోలి ఎమ్మెల్యే కృష్ణ ఘజ్బె అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో మాట్లాడారు. రాష్ట్రంలో ఉద్యోగులకు జీతాలు ఇవ్వకుండా, నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వకుండా అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు. సంక్షేమ పథకాలు బీఆర్‌ఎస్ నాయకలకే అందుతున్నాయని, రాక్షస పాలనను అంతమొందించాలంటే బీజేపీకి పట్టం కట్టాలన్నారు. కార్యక్రమంలో అసెంబ్లీ ఇన్‌చార్జి సూర్యకాంత్ గిత్త, రత్నకర్‌రెడ్డి, అడె మానాజీ, సాకటి దశరథ్, బాబారావు శేఖర్, భువన గిరిస్వామి, సోమ ప్రవీణ్‌రెడ్డి, దేవన్న పాల్గొన్నారు.


కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న బీజేపీ నాయకులు

బీజేపీ అధికారంలోకి వస్తుంది

ఆదిలాబాద్: రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి వస్తుందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాయల్ శంకర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం పలువురు పార్టీలో చేరగా, మహారాష్ట్ర కేలాపూర్ అర్నీ ఎమ్మెల్యే సందీప్ దుర్వేతో కండువాలను కప్పించి పార్టీలోకి ఆహ్వానించారు. మోర శ్రీనివాస్, విజయ్, వేదవ్యాస్, దత్త, సంతోష్ పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

ఉట్నూర్‌రూరల్: గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యమని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. శుక్రవారం ఉట్నూర్ మండలంలోని కన్నాపూర్, రాంజీగూడ, ఉమాపతి కుంట గ్రామాల్లో పర్యటించారు. పోడు భూములకు పట్టాలిచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని, జాన్సన్ నాయక్ కేటీఆర్ పేరు చెప్పుకొని రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. ఆయన వెంట మండల అధ్యక్షుడు అబ్దుల్ ఖయ్యూం, దూట రాజశ్వర్, లాజర్, ఇమ్రాన్, భీమన్న, అహ్మద్, మజీద్, మోబీన్, సాయి, కొత్తపల్లి మహేందర్, సుధాకర్, నగేశ్, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న వెడ్మ బొజ్జు పటేల్

ప్రజలను మోసం చేస్తున్న కేసీఆర్

బోథ్: సీఎం కేసీఆర్ ఉచిత పథకాలు, హామీలతో ప్రజలను మోసం చేస్తున్నారని బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు ఆడె గజేందర్ ఆరోపించారు. శుక్రవారం మండలంలోని పార్డి(కె) గ్రామంలో పర్యటించారు. గ్రామస్తుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బోథ్ నియోజకవర్గంలోని ఆదివాసీ, గిరిజన గ్రామాల్లో ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపిస్తామన్నారు. కాగా పలువురు మహిళలు కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో గుడాల శేఖర్, బత్తుల రమేష్, అరుణ రెడ్డి, రాధబాయి, విజయ్ భాస్కర్ రెడ్డి, సంతోష్ రెడ్డి, పవన్ పాల్గొన్నారు.

ఇంటింటికీ సంక్షేమ ఫలాలు


స్పోర్ట్స్ కిట్లు అందజేస్తున్న ఎమ్మెల్యే

నేరడిగొండ: బీఆర్‌ఎస్ హయాంలో ఇంటింటికీ సంక్షేమ ఫలాలు అందాయని బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు, బోథ్ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్ జాదవ్‌లు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో సమావేశ మందిరంలో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. 32 గ్రామ పంచాయతీలకు సంబంధించిన స్పోర్ట్స్ కిట్లను సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ సంతోష్ రెడ్డి, ఎంపీడీవో అబ్దుల్ సమద్, మండల కన్వీనర్ అల్లూరి శివారెడ్డి, మండల ఉపాధ్యక్షుడు ఏలేటి మహేందర్ రెడ్డి, సర్పంచ్ పెంట వెంకట రమణ, సయ్యద్ లాలు పాల్గొన్నారు.

మైనార్టీల అభివృద్ధికి కృషి

ఇచ్చోడ: మైనార్టీల అభివృద్ధికి బీఆర్‌ఎస్ ప్రభుత్వం కృషి చేస్తున్నదని ఎంపీపీ నిమ్మల ప్రీతంరెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. దేశంలో ఎక్కడా లేని విధంగా బీఆర్‌ఎస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు గాడ్గే సుభాష్, శివకుమార్ రెడ్డి, జాహెద్, కోఆప్షన్ సభ్యులు మహిముద్‌ఖాన్, ఎంపీడీవో కార్యాలయం సూపరింటెండెంట్ పుష్పలత పాల్గొన్నారు.

సంక్షిప్తం..

పరామర్శ

బోథ్: మండలంలోని ధన్నూర్(బి) గ్రామానికి చెందిన ముసుకు రాజేశ్వర్ రెడ్డి సతీమణి ఇందిర ఇటీవల గుండెపోటుతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు శుక్రవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.

దశాబ్ది ఉత్సవాల బుక్‌లెట్ల పంపిణీ

బోథ్: బోథ్ ఎంపీపీ తుల శ్రీనివాస్ శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో దశాబ్ది ఉత్సవాల బుక్‌లెట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో సుశీల్ రెడ్డి, ఎంపీవో జీవన్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కదం ప్రశాంత్, శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

బోథ్: బోథ్ పట్టణంలోని న్యూ కాలనీలో సీసీరోడ్డు పనులను సర్పంచ్ సురేందర్ యాదవ్ శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో జెడ్పీ కోఆప్షన్ సభ్యులు తాహేర్ బిన్ సలాం, ఉప సర్పంచ్ కట్ట పల్లవి, షేక్ రజియా బేగం, తుకారం, లక్ష్మి, పంచాయతీ కార్యదర్శి అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ కౌన్సిల్ సభ్యుడిగా గోపాల్

బోథ్: బీజేపీ కౌన్సిల్ సభ్యుడిగా మండలంలోని సూర్యనగర్ గ్రామానికి చెందిన జాదవ్ గోపాల్ నియమితులయ్యారు. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

టీపీసీసీ అధ్యక్షుడిని కలిసిన అరుణ్ కుమార్

బోథ్: టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డిని హైదరాబాద్‌లో కాంగ్రెస్ నాయకులు తుల అరుణ్‌కుమార్ మర్యాద పూర్వకంగా కలిశారు. జిల్లాలో పార్టీ పరిస్థితి గురించి చర్చించినట్లు తెలిపారు. ఆదిలాబాద్ కాంగ్రెస్ యూత్ ప్రధాన కార్యదర్శి చెట్ల మహేందర్ ఉన్నారు.

ఆర్థిక సాయం

ఉట్నూర్‌రూరల్: మండలంలోని రాంపూర్(కే) గ్రామానికి చెందిన విషంరావు తనయుడు విఘ్నేశ్ ఛత్తీస్‌ఘడ్‌లోని రాయపూర్‌లో ఎన్ఐటీలో సీటు రావడంతో ఆదివాసీ హెల్ప్ లైన్ సెంటర్ నిర్వహకులు ఐటీడీఏ పీవో చాహత్ బాజ్‌పాయ్ చేతుల మీదుగా రూ. 20 వేలను విద్యార్థి తండ్రికి అందచేశారు. కార్యక్రమంలో ఎంపీపీ జైవంత్‌రావు, మంగం విషంరావు, ఆదివాసీ హెల్ప్‌లైన్ సెంటర్ సభ్యులు ఆత్రం రాజ్‌కుమార్, కుర్సెంగ మారుతి పాల్గొన్నారు.

ఆలయ వార్షికోత్సవం

తలమడుగు: మండల కేంద్రంలోని వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ వార్షికోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు యజ్ఞం, భజన, కల్యాణం జరిపించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి పూజలు చేశారు.

మున్నూరుకాపు ప్లీనరీకి తరలిరండి

బోథ్: హైదరాబాద్‌లోని జలవిహార్‌లో ఈనెల 27న నిర్వహించే మున్నూరుకాపు ప్లీనరీ సమావేశానికి తరలిరావాలని నియోజకవర్గ కోఆర్డినేటర్ తోట శివన్న పిలుపునిచ్చారు. నియోజకవవర్గంలోని 9 మండలాల్లోని అధ్యక్షులు, కన్వీనర్లు, సభ్యులు సభకు తరలిరావాలని కోరారు.

గర్భిణులకు వైద్య పరీక్షలు

సిరికొండ: మండలంలోని కొండపూర్ హెల్త్‌సెంటర్‌లో వైద్యులు ప్రతాప్ నాయక్ శుక్రవారం గర్భిణులకు వైద్య పరీక్షలు చేశారు. గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. అనంతరం న్యూట్రీషన్ కిట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ విజయ్‌కుమార్, గంగమ్మ, వైద్య సిబ్బంది సూర్యకళ, ఏఎన్ఎం తురుపాబాయి, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

కాంగ్రెస్ టికెట్ కోసం దరఖాస్తు

ఇచ్చోడ: మండలంలోని తలమద్రి పంచాయతీ పరిధిలోని కొసుగూడకు చెందిన కొడప జాలైజాకు శుక్రవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నాడు. గతంలో తలమద్రి సర్పంచ్‌గా నాలుగు సార్లు పనిచేశారు. ప్రసుతం ఆయన సతీమణి జాలై కమల తలమద్రి ఎంపీటీసీగా కొనసాగుతోంది.

ఆర్టీసీ సేవలపై ప్రచారం

బోథ్: మండలంలోని సొనాల గ్రా మంలో ఆర్టీసీ అందిస్తున్న సేవలపై సిబ్బంది ప్రచారం నిర్వహించారు. శుక్రవారం గ్రామ పంచాయతీ కా ర్యాలయంలో గమ్యం యాప్, టీ9 30, టీ9 60 టికెట్ గురించి వివరించారు. కార్యక్రమంలో వీబీవో అశో క్, శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి స్వామి, గ్రామస్తులు పాల్గొన్నారు.

సర్వమతాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న

ఆదిలాబాద్‌టౌన్: సర్వమతాలకు తమ ప్రభుత్వం సమాన ప్రాధాన్యతనిస్తోందని ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. శుక్రవారం ఆదిలాబాద్ పట్టణంలోని శంకర్‌గూడలో కుమ్మ కులస్తుల ఆరాధ్య దైవమైన బీరప్పా ఆలయ నిర్మాణ పనులను ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆలయ నిర్మాణం కోసం రూ.47 లక్షల నిధులు కేటాయించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు అజయ్, కౌన్సిలర్లు రఘుపతి, అశోక్ స్వామి, రాజు, రాంకుమార్, ఐలయ్య, పోతన్న, వెంకన్న, రాజారెడ్డి పాల్గొన్నారు.

దివ్యాంగులకు అండగా ప్రభుత్వం

కైలాస్‌నగర్: దివ్యాంగులకు అండగా నిలబడాలనే ఉద్దేశంతోనే ఆసరా పెన్షన్‌ను మరో రూ.1000 పెంచిందని ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. శుక్రవారం పట్టణంలోని టీటీడీసీ సమావేశ మందిరంలో దివ్యాంగులు, బీడీ టేకేదార్‌లకు మంజూరైన పెన్షన్లను పంపిణీ చేశారు. ప్రభుత్వం నెలకు రూ. 4016 పెన్షన్‌ను అందిస్తోందన్నారు. ఆదిలాబాద్ నియోజకవర్గంలో 3055 మంది దివ్యాంగులు పెన్షన్ పొందుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో డీఆర్‌డీవో కిషన్, గ్రంథాలయ చైర్మన్ మనోహర్, మున్సిపల్ వైస్ చైర్మన్ జహీర్ రంజాని, అజయ్ పాల్గొన్నారు.


పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జోగు రామన్న

పోస్టర్ ఆవిష్కరణ

ఆదిలాబాద్‌టౌన్: సాహిత్య సామ్రాట్ అన్నభావు సాఠే భవన నిర్మాణ పనులు ఈనెల 30న ప్రారంభించనున్నట్లు ఎమ్మెల్యే జోగు రామన్న తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో అన్నభావుసాఠే జయంతి ఉత్సవాలకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు ఉద్ధవ్ కాంబ్లే, మెట్టు ప్రహ్లాద్, దత్తరాజ్ కాంబ్లే, యూనుస్ అక్బాని, మాధవ్, వాసుదేవ్, సంబాజీ, జ్ఞానోబా, నాందేవ్, సచిన్ పాల్గొన్నారు.

ఎన్నికలకు ముందే రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలి

బోథ్: బోథ్‌ను రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలని ఐకేపీ వీవోఏలు డిమాండ్ చేశారు. శుక్రవారం దీక్షలో కూర్చున్నారు. వీవోఏల మండల అధ్యక్షుడు స్వామి మాట్లాడుతూ.. రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు ప్రకటనను ప్రభుత్వం ఎన్నికలకు ముందే ప్రకటించాలని, లేదంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో ఐకేపీ వీవోఏల మండల కార్యదర్శి పవార్ శ్యాంరావ్, కోశాధికారి ఎం.శ్రీనివాస్, ఆత్రం దేవిదాష్ జాదవ్, దత్తులు పాల్గొన్నారు.

రేపు డివిజన్‌పై సమావేశం

డివిజన్ ఉద్యమాన్ని ఉధృతం చేయడం, ఆమరణ దీక్షలు చేపట్టడంతో పాటు పలు అంశాలపై చర్చించేందుకు ఆదివారం షాదీఖానాలో సమావేశం నిర్వహించనున్నట్లు బోథ్ డివిజన్ సాధన సమితి సభ్యులు శుక్రవారం తెలిపారు. ఉదయం 11 గంటలకు ప్రారంభమయ్యే సమావేశానికి సర్పంచులు, వార్డు సభ్యులు, జెడ్పీటీసీలు, ఎంపీపీ, యువకులు, ఉద్యోగులు హాజరు కావాలని కోరారు.

పనిచేయని ట్రాన్స్‌ఫార్మర్ల పంపిణీ

- విద్యుత్ సరఫరా కాక లబోదిబోమంటున్న రైతులు
- పట్టించుకోని ట్రాన్స్‌కో అధికారులు

తాంసి: వ్యవసాయ మోటర్లకు త్రీఫేజ్ విద్యుత్ అందించే ట్రాన్స్‌ఫార్మర్ చెడిపోతే వెంటనే ట్రాన్స్‌ఫార్మర్‌కు మరమ్మత్తులు లేదా దాని స్థానంలో మరో ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసే బాధ్యత విద్యుత్ అధికారులపై ఉంటుంది. కానీ ట్రాన్స్‌ఫార్మర్ స్థానంలో మళ్లీ చెడిపోయిన ట్రాన్స్‌ఫార్మర్‌ను పంపిణీ చేసి చేతులు దులుపుకుంటున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాంసి మండల కేంద్రంలో ట్రాన్స్‌ఫార్మర్ పదిహేను రోజుల క్రితం చెడిపోయింది. దీంతో రైతులు తలకొంత డబ్బులు పోగుచేసి ట్రాన్స్‌ఫార్మర్‌ను జిల్లా కేంద్రానికి తీసుకెళ్లారు. అయితే ట్రాన్స్‌కో అధికారులు దాని స్థానంలో పని చేయని ట్రాన్స్‌ఫార్మన్ ఇచ్చారు. దానిని బిగించి పని చేయకపోవడంతో అధికారులకు సమాచారం ఇచ్చారు. పొరపాటు జరిగిందని మరో ట్రాన్స్‌ఫార్మర్ తీసుకెళ్లాలన్నారు. మళ్లీ శుక్రవారం మరో ట్రాన్స్‌ఫార్మర్ ఇచ్చారు. అది కూడా పని చేయకపోవడంతో రైతులు అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి నూతన ట్రాన్స్‌ఫార్మర్ అందించాలని రైతులు కోరుతున్నారు.


ట్రాన్స్‌ఫార్మర్‌ను ట్రాక్టర్‌లో తీసుకెళ్తున్న రైతులు

'అనిల్ జాదవ్‌ను భారీ మెజారిటీతో గెలిపిస్తాం'

బోథ్: బోథ్ నియోజకవర్గ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్ జాదవ్‌ను భారీ మెజారిటీతో గెలిపిస్తామని ఎంపీపీ తుల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో అనిల్ జాదవ్‌ను సన్మానించారు. బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు ఒకేతాటిపై ఉన్నామని, రానున్న ఎన్నికల్లో విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో శ్రీధర్ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.


అనిల్‌ను సన్మానిస్తున్న ఎంపీపీ శ్రీనివాస్

బీఆర్‌ఎస్‌తోనే మైనారిటీల సంక్షేమం

తెలంగాణ ప్రభుత్వం మైనారిటీల సంక్షేమానికి కట్టుబడి ఉందని ఎంపీపీ తుల శ్రీనివాస్ అన్నారు. మైనారిటీ యువత కోసం వందశాతం సబ్సిడీతో రూ. లక్ష సాయం అందించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో చెక్కులు పంపిణీ చేశారు.

ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత

నేరడిగొండ: ఆధ్యాత్మికంతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని నేరడిగొండ జెడ్పీటీసీ, బోథ్ నియోజకవర్గ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్ జాదవ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని శబరిమాతా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ప్రతిఒక్కరూ ఆధ్యాత్మిక మార్గంలో నడవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ పెంట వెంకట రమణ, ఉప సర్పంచ్ ఏలేటి దేవేందర్ రెడ్డి, శివారెడ్డి, తిరుమల్ గౌడ్, సాబ్లే నానక్‌సింగ్, పాండురంగ్ పాల్గొన్నారు.

జెడ్పీటీసీని కలిసిన అనిల్ జాదవ్

ఇచ్చోడ: తాంసి జెడ్పీటీసీ తాటిపెల్లి రాజును బోథ్ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్‌జాదవ్ శుక్రవారం ఆదిలాబాద్‌లో ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. తనకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఆయన వెంట ఎంపీపీల ఫోరం జిల్లా అధ్యక్షుడు తుల శ్రీనివాస్, తిరుమల్‌గౌడ్ ఉన్నారు.

వరస భేటీలతో బిజీ బిజీ..

బోథ్ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా అధిష్టానం అనిల్‌జాదవ్‌ను ప్రకటించడంతో నాలుగు రోజుల నుంచి ఆయన బీఆర్‌ఎస్ నాయకులను వరుసగా భేటీ అవుతున్నారు. బోథ్ ఎంపీపీ తుల శ్రీనివాస్, బోథ్ పీఏసీఎస్ చైర్మన్ కదం ప్రశాంత్‌లను మండల పరిషత్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. నేరడిగొండ ఎంపీపీ రాథోడ్ సజన్, మాజీ టీఆర్‌ఎస్ కన్వీనర్ కమల్‌సింగ్, ఆదిలాబాద్ జిల్లా బంజారా సేవ సంఘం జిల్లా కమిటీ సభ్యులు అనిల్‌జాదవ్‌ను నేరడిగొండలోని ఆయన నివాసంలో కలిసి సన్మానించారు.

'ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి'

ఆదిలాబాద్‌టౌన్: ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని తెలంగాణ రాష్ట్ర అవుట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ జేఏసీ కమిటీ నాయకులు కోరారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే జోగు రామన్నకు వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రెగ్యులర్ చేయాలన్నారు. ఏజెన్సీలను రద్దు చేసి, ప్రభుత్వమే నేరుగా వేతనం చెల్లించాలని, మరణించిన కుటుంబాలకు రూ.5లక్షల ఆర్థిక సహాయం అందించాలని కోరారు. దొంతుల ప్రవీణ్, స్వామి, బండ శ్రీను, రవి, రాకేశ్, దయానంద్, తిరుపతి, సారయ్య, రాజు, శైలేందర్ గౌడ్, వెంకటేశ్, ఫిరోజ్, జ్ఞానేందర్, శివ పాల్గొన్నారు.